RNI No. APTEL/2003/12253

# భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

# BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC Care List Group - 1
Journal Sl. No 34 under
Arts and Humanities
Category

Vol : 19 Issue No. 1 (1) Monthly January (1) 2022 ISSN No. : 2456-4702 Rs. : 15/-



## సావిత్రిబాయి ఫూలే

# Contents (విషయ సూచిక)


| | | |
|---|---|---|
| 1. వాలాగ్ని నాటికలు - పరిశీలన | - బాదరవేణి నాగరాజు | 6 |
| 2. వరంగల్ జిల్లా వచన కవితా పరిణామం | - బోజనపల్లి లక్ష్మణ్‌కుమార్ | 10 |
| 3. ఆచార్య కొలకలూరి ఇనాక్ నవలలు-దళిత స్త్రీ బ్రతుకు పోరాటం | - సురేఖ దుగులూరు & <br> - డా॥. వై. సుభాషిణి | 14 |
| 4. మాతృభాషతోనే మనోవికాసం - నూతన జాతీయ విద్యా విధానం 2020 | - డా॥. భూక్యా రాజారాం | 18 |
| 5. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి సాగర సంగమం కథ - దళిత చైతన్యం | - డా॥. గుండ్లూరు వెంకట రమణ | 22 |
| 6. అనుబంధాలకు చిరునామా 'మహీధర' నవలలు | - కచ్చళ్ళ బలరామ్ | 24 |
| 7. అస్పృశ్యమవుతున్న దేశీ శబ్దజాలం నిమ్నతీకరణంలో | - డా॥. పి.ఎ. సత్యనారాయణ | 28 |
| 8. అభ్యుదయ శంఖారావం - అనిసెట్టి కవిత్వం | - డా॥. పి. విజయకుమార్ | 31 |
| 9. దళిత కవిత్వం - సామాజిక చైతన్యం | - ఆచార్య డి. వి. శ్రవణ్ కుమార్ | 34 |
| 10. వేదాంగ వాఙ్మయంలో స్మృతులు | - డా॥. డి.ఉదయకుమారి | 39 |
| 11. ప్రాచీన కథాకావ్యాల్లో తెలుగువారి సంస్కృతి - జీవన విధానం | - డా॥. వేదాంతం. బి.యమ్.యమ్ | 42 |
| 12. తిక్కన తెలుగు తెన్నులు | - డా॥. వై. విజయలక్ష్మి | 44 |
| 13. కుందుర్తి కవిత్వంలో మానవీయత | - డా॥. చింతల రాకేశ్ భవాని | 47 |
| 14. 'వలస' నవల : వస్తు పరిణామం | - డా॥. వి. శాంతిలక్ష్మి | 52 |
| 15. అంగర వెంకట శివ ప్రసాదరావు కథలు - మానవతా విలువలు | - నద్దన పుట్టి గణేష్ | 55 |
| 16. శ్రీ గొట్టిముక్కల సుబ్రహ్మణ్యశాస్త్రి గారి సాహిత్యము - పరిశీలన | - కాంపల్లె రవిచంద్ర | 59 |
| 17. అమెరికా తెలుగు కథానిక - మహిళ | - యన్. మహేశ్వరి & <br> - ఆచార్య మూలె విజయలక్ష్మి | 63 |
| 18. కాకాని చక్రపాణి నవలలు - సమగ్ర పరిశీలన | - మల్లెంబాక వేంకటరావు | 66 |
| 19. జయంతి ప్రకాశ శర్మ కథలు - సామాజిక చైతన్యం | - మొండి స్వామి | 72 |
| 20. పింగళి - కాటూరి 'అజ్ఞాన కృతము' కరుణశ్రీ 'పుష్ప విలాపం'.. | - నలసాని రాం ప్రసాద్ | 76 |
| 21. సాహిత్య ప్రస్థానం కథల్లో - మద్యంపై పోరాడిన స్త్రీ పాత్రలు | - పి. సాయిలక్ష్మి | 82 |
| 22. ద్రావిడ భాషల్లో భారతాలు | - డా॥. వి. పళని | 87 |
| 23. కప్పగంతుల లక్ష్మణశాస్త్రి సాహిత్య పరిచయం | - ఆర్. గోపాల్ | 90 |
| 24. డా॥. ఎమ్.వి.జె. భువనేశ్వరరావు 'ఈత రాని పడవలు' కథలోని.. | - శివయ్య రాజులపాటి | 93 |
| 25. జూకంటి జగన్నాథ కవిత్వంలో చారిత్రక సాంస్కృతిక అంశాలు | - యస్. మహేందర్ | 98 |
| 26. అనురాగ తరంగాలు నవల - అద్దె గర్భం చిత్రణ | - వడ్డివాటి మల్లయ్య | 101 |
| 27. తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే | - డా॥. పెండ్యాల లావణ్య & <br> - డా॥. బూసి వెంకటస్వామి | 109 |
| 28. Philosophical Concepts in the Bhagavad Gita - An Overview | - Ashok Manda | 113 |
| 29. A Literature Review on the Challenges of Learning English Skills... | - B.Venkateshwarlu & <br> - K.Saritha | 118 |
| 30. History, Architecture and Terrain analysis of Chandragiri fort | - Dr. Meesala Ramakrishna, <br> - Dr. Doneti Sivaji & <br> - Dr. Seelam Srinivasa Rao | 123 |
| 31. SOCIO POLITICAL CONCERNS in Nayantara Saghal's ... | - Dr. C. Jaiganesh | 131 |
| 32. Erroneous Companionship in Shobhaa De's work Snapshots | - V.Hamsaveni | 136 |

BHAVAVEENA
Vol. 19, Issue. 1, January (1) 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి సాగర సంగమం కథ – దళిత చైతన్యం

– డా॥. గుండ్లూరు వెంకట రమణ, తెలుగు ఉపన్యాసకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గణపవరం, ప.గో. జిల్లా.

'సాగర సంగమం' అనే కథను కథక చక్రవర్తి 'శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి' రాశారు. మన భారతదేశం 19, 20 వ శతాబ్దాలు బ్రిటీష్ వారి పరిపాలనలోనే మగ్గిపోతూ వచ్చిందనే విషయం తెలిసిందే. అయితే వారి ప్రభావం పరోక్షంగా, కొన్నిసార్లు ప్రత్యక్షంగా తెలుగు సమాజం మీద, సాహిత్యం మీద కూడా పడింది.

బ్రిటిష్ వారు స్థానిక విషయాలలో పట్టు సాధించడం కోసం మన భారతీయ భాషలను నేర్చుకున్నారు. వారి ఇంగ్లీష్ భాషను మనకు నేర్పించారు. ఇదంతా ముద్రణా యంత్రం గొప్పతనమని వేరే చెప్పక్కర్లేదు. అదికూడా వారి పుణ్యమే. ఇంగ్లిష్ భాషను నేర్పే క్రమంలో బైబిల్‌ను ముద్రించి దాన్ని మన భారతీయ సమాజానికి పరిచయం చేశారు. ఇది కొన్ని వర్గాల వారిని ముఖ్యంగా దళిత వర్గాల్ని బాగా ఆకర్షించింది. ఎందుకంటే ఈ సమాజం అప్పటికే చాతుర్వర్ణ వ్యవస్థతో కుళ్ళి కంపుకొడుతూ ఉన్నది గనక. వాళ్ళని ఏ గుడిలోకి, ఆలయంలోకి ప్రవేశించనిచ్చేవారు కాదు. కాబట్టి అగ్ర వర్ణాలవారికి అదొక మత ప్రచారంగా కనపడటం వల్ల వాళ్ళు అంతగా దానిపై సుముఖత చూపించి ఉండకపోవచ్చు. ఏదయినా కానీ ఒక కులం ఇంకో కులంతో కలవటానికి ఎవరూ ఒప్పుకొనని పరిస్థితుల్లో క్రైస్తవ్యం కొంత ఆ కులం బూజుని కొంత దులిపి పారేసిందని చెప్పవచ్చు. శ్రీపాద ఈ విషయాలు పట్టుకొని ఒక అద్భుతమైన కథను రాశారు. అదే ఈ సాగర సంగమం కథ.

**ఇతివృత్తం :** కాటం రాజు అనే ఒక మాల అబ్బాయి, సోమాలి అనే మాదిగ అమ్మాయి ఒక రెడ్డి ఇంట్లో పని చేస్తున్న క్రమంలో పరస్పరం ఒకరినొకరు ప్రేమించుకోగా, వారిరు వర్గాల కుల పెద్దలు అంగీకరించకుండా కులం నుండి వెలివేస్తామన్నప్పుడు వారి రెండు కుటుంబాలు దేవ సహాయం గారి సహాయంతో కిరస్తానీ మతం (క్రైస్తవ మతం) లో చేరి పెళ్ళి చేసుకోవడమే ఇందులోని ఇతి వృత్తం.

కాటం రాజు, సోమాలి పేర్రెడ్డి ఇంట్లో పనిచేస్తూ ఉంటారు. ఒకరి పట్ల ఒకరికి పరస్పర ఇష్టం ఉండటం వల్ల ఒకరిని విడిచి మరొకరు ఉండలేకపోతారు. అనేక సరదా కబుర్లు చెప్పుకుంటూ శ్రమ తెలీకుండా పని చేస్తుంటారు. సరిగ్గా ఇలాంటప్పుడు రంగమ్మ అక్కడికొచ్చి వాళ్ళను చూసి ముచ్చట పడి సరసంగా నాలుగు మాటలని వెళ్ళిపోగా వాళ్ళిద్దరూ ఫక్కున నవ్వుకుంటారు. పరస్పర ప్రేమికులు కాబట్టి. ఈ విషయాన్ని గంగన్నకు చెప్పకుండా "నీ కూతురికింకా పెళ్ళి చెయ్యవుటరా గంగడూ !" అంటుంది. సోమాలి నాన్న గంగన్న. చేయాలమ్మా. దానికి మీరే సాయం చేయ్యాలంటాడు. సరే చేస్తానని చెబుతుంది. అయితే సోమాలిని రోజూ ఇంటికి తప్పకుండా పంపించమంటుంది. పంపిస్తానని చెప్పి గంగయ్య పొలానికి వెళ్తాడు.

ఒకనాడు కాటంరాజు చెట్టెక్కి అందులో ఉండే యెండిన రెమ్మల్ని విరుస్తుండగా సోమాలి కిందుండి వాటిని పోగేస్తుంటుంది. దీన్ని గంగయ్య చూస్తాడు. వాళ్ళిద్దరూ ఒక్కసారిగా ఉలిక్కిపడతారు. ఆ రెమ్మల్ని మీ కోసమే తెంపానంటాడు. నువ్వు మంచోడివి బాబు. వచ్చే పెళ్ళాన్ని బాగా చూసుకో అంటూ గంగయ్య వెళ్ళిపోతాడు. సోమాలి కాటంరాజు ఊపిరిపీల్చుకుంటారు. కాటంరాజుని వదిలి వెళ్ళలేక 15సార్లు వెనక్కి తిరిగి చూస్తూ ఇంటికి చేరుకుంటుంది సోమాలి.

సోమాలి వేషం, ప్రవర్తన అన్నీ మారిపోతాయి. వంట ముసలమ్మ కబుర్లు సోమాలికి చాలా ఆసక్తిగా ఉండటం వల్ల ఆమెతోనే ఎక్కువ సమయం రెడ్డి గారింట్లోనే

గడుపుతుంది. ఎవరికీ బయట వాల్లకు కనబడదు. రెడ్డి అరుగు మీద కూచునుండగా కాటం రాజు పొలం నుంచి ఇంటికొస్తాడు. రెడ్డి సోమాలిని చూపిస్తూ "ఓరేయి! సోమాలు పెళ్ళి కూతురులాగ వుందిరా." అనంటాడు. రంగమ్మ కలుగజేసుకుని కాటణ్ణి మీరు పెళ్ళి చేయండం టుంది. సోమాలి, కాటంరాజుల హృదయాలు ఉప్పొంగి పోతాయి.

కాటంరాజు తండ్రి నరిసీములు, తల్లి పోలమ్మ. వీరిది మాలపల్లి. కాటంరాజు సోమాలి ఇచ్చిన నీల్లు తాగాడని, ఆమె ఇచ్చిన పచ్చడి నంజుకున్నాడని, కుల పెద్దలందరూ సమకూడి కాటంరాజు కుటుంబాన్ని కులం నుండి వెలివేస్తామని అంటారు. అటు మాలలకీ, ఇటు మాదిగలకీ దూరం అయిపోతామని నరిసీములు బాధ పడ్తుండగా, పోలమ్మ వారి గత జీవితాన్ని గురించి చెప్పి ధైర్యం పోస్తుంది. నరిసీములు బొబ్బిలి కథ చక్కగా పాడటం వల్ల మనసుపడి పోలమ్మ అన్నల్ని, వదినల్నీ, చివరకు భర్తనీ వదిలేసి వచ్చేస్తుంది. కోరుకున్న మొగుడు దొరికితే కులమెందుకని ప్రశ్నిస్తుంది పోలమ్మ. మాదిగ పల్లిలోనూ ఇలాగే గంగన్నను నిలదీసి సోమాలిని గురించి చెప్తారు. దానికేం తెలీదు చిన్నపిల్ల అనంటాడు గంగయ్య. "వారం రోజుల్లో నీ కూతురికి పెళ్ళి చెయ్యకపోతే కులంలో నుంచి నిన్ను కేటాయించేస్తా" మని ఖచ్చితంగా ఊరి పెద్దలందరూ గంగన్నతో అంటారు. గంగన్న నేరుగా రంగమ్మ దగ్గరకు ఈ విషయమై మాట్లాడటానికొస్తాడు. సోమాలి అక్కడే ఉంటుంది.

కాటంరాజు తల్లిదండ్రులు దేవసహాయం, మధురం అనేవాల్లను ఈ విషయమై మాట్లాడటానికి సంప్రదిస్తారు. దేవయ్య మాల. మధురం వెలమ. వీల్లు కిరస్తానీ మతం పుచ్చుకుని కులభేదం లేకుండా పెళ్ళి చేసుకొని ఉంటారు. వీరిద్దరు క్రైస్తవమతం గురించి ఒకరి తర్వాత ఒకరు ఉపన్యాసాలిచ్చి క్రైస్తవ మతంలో కలిసేటట్లు చేస్తారు. గంగయ్య పెళ్ళి విషయం మాట్లాడ్డానికి రెడ్డి ఇంటికొచ్చి అన్నీ చెప్తాడు. పేర్రెడ్డి, రంగమ్మలు సోమాలికి కాటనితో పెళ్ళి జరిపించి ఇక్కడే ఉంచుకుంటామని ఏం భయమ వసరం లేదని చెప్తారు. రంగమ్మ సోమాలినడిగి ఆమె ప్రేమ విషయాలన్నింటినీ తెలుసుకుని కొంత ధైర్యాన్ని నూరిపోస్తుంది. కాటన్ని చేనుకొని సుఖపడుమని చెబుతుంది. అలా మనసుకు ఆసరా కల్పించి కాటంరాజు దగ్గరికెళ్ళి మాట్లాడమంటుంది. సోమాలి మెల్లిగా లేచి వెళ్ళి నూతి వైపు వెళ్తుంది. కాటంరాజు అక్కడ చెట్లకు నీళ్ళు కడుతూ ఉంటాడు. రెడ్డి గంగన్నకు మాట ఇవ్వడం వల్ల తాను కూడా సోమాలినిచ్చి పెళ్ళి చేయడానికి ఒప్పుకుంటాడు. నగలు చేయుమని రంగమ్మ సన్నాసి రెడ్డికి డబ్బులిచ్చి ఉంటుంది. సోమాలి పొంగిపోతుంది. అక్కడికి అప్పుడే దేవసహాయం వస్తాడు. ఇరువురు ఈ విషయం మాట్లాడుకుంటారు. ఇరువురికి పెళ్ళౌతుంది. ఒక వారం తర్వాత యాకూబూ, దావీదూ కాలువ గట్టున కూర్చుని "మాలాడికీ మాదిగదానికీ పెళ్ళా? ఎక్కడైనా జరిగిందా యిలాగా?" అని అనుకుటుంటారు. చివరికి "కిరస్తానీ మతం మంచిది కాదోస్" అననుకుంటారు.

శ్రీపాద వారు 1931లో ఈ కథను రాశారు. సాధారణంగా మాలలకూ మాదిగలకూ సఖ్యత ఉండదు. ఒకరినొకరు కలుపుకొనిపోరు. ఒకరి ఇళ్ళలోకి మరొకరు వెళ్ళరు, తినరు. ఇలాంటి సమయంలో క్రైస్తవ మతం ప్రవేశించటం వల్ల ఏ కుల, జాతి, మత భేదాలు లేకుండా అందరూ సమానంగా మెలుగుతూ, కొంతలో కొంత మార్పు అనేది సమాజంలో చోటు చేసుకుంది. ఇట్లా క్రైస్తవ మతంలో చేరితే ఏ భేదాలుండవని తెలిసి కాటంరాజు, సోమాలీ లిరువురు కిరస్తానం తీసుకుని పెళ్ళి చేసుకుంటారు. ఇదొక సామాజిక మార్పుకు నాందిగా చెప్పవచ్చు.

★★★